ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 14
సంచిక : 86
పేజీలు : 3

గురువారం, నవంబర్ 20, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## రామన్నగూడెం లో మహిళ హత్య



**టి మీడియా నవంబర్ 19,నెల్లికుదురు:** గుర్తు తెలియని వ్యక్తులు మహిళను హత్య చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారంకురవి మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన కళ్లెపు పద్మ(62) నెల్లికుదురు మండలం రామన్నగూడెం కు చెందిన తన కూతురు కొయ్యడి సరిత ఇంటి వద్ద నివసిస్తోంది. సరిత ఆమె భర్త సుధాకర్ బతుకుతెరువు కోసం హైదరాబాదు వెళ్లారు. గత కొంతకాలంగా పద్మ ఒంటరిగా కూతురు ఇంటిలోనే ఉంటుంది. బుధవారం ఉ.8గం.ల వరకు పద్మ ఇంటిముందు ముగ్గు వేయకపోవడంతో ఇంటి పక్క వారు వెళ్లి చూసేసరికి రక్తపు మడుగులో చనిపోయి ఉంది. దీంతో ఆమె కూతురు సరితకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే హైదరాబాద్ నుంచి సరిత ఆమె భర్త రామన్నగూడెం వచ్చి చూడగా మెడకు కాళ్లకు రక్త గాయాలతో చనిపోయి ఉంది. ఈ మేరకు పద్మను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చంపి ఉంటారని ఆమె కూతురు సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రామయ్య ఇటు చూడయ్యా

## -వివాదం లో చక్కెర పొంగలి

### -సిట్ల లో ఉండని సిబ్బంది
### -దీపరాధన లేని ఫోటోలు

**టి మీడియా, నవంబర్ 19 , భద్రాచలం :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన గొప్ప పుణ్యక్షేత్రం, గోదావరి ఒడ్డున వెలసిన దివ్యసన్నిధానం భద్రాచలం. త్రేతాయుగంలో శ్రీరాముడు వనవాస సమయంలో నడయాడిన పుణ్య భూమి ఇది. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఈ క్షేత్రంలో జరుగుతున్న వ్యవహా రాలు కు అంతే లేకుండా పోతోంది. ఈఓ కార్యాలయం నిర్వహణ నే నిర్లక్ష్యం లో సాగుతోంది..అక్కడ సిబ్బంది పాపం సిట్ల లో కంటే బైట సైట్ల లోనే ఎక్కువ కనిపిస్తారు.ఆ కార్యాలయం లో ఉన్న రామయ్య ఫోటో లు కు నిత్య దీపారాధన లేదు.ఆలయానికి ఉన్న పవిత్రత ఉన్న (దేముడి విగ్రహాలు,ఫోటో లు ఉన్న స్థలం)చెప్పులు వేసుకొని కలియ తిరుగుతున్నారు. ఎవరు వస్తున్నారో,ఎందుకు అకార్య లయం కు వచ్చి పోతారోఅడగ టానికి గేటు వద్ద మనిషి (వాచ్ మెన్)కూడా లెరు.ఇక స్టోర్ రూమ్, రికార్డ్ రూములు గురించి చెప్పాల్సిన పని లేదు.పాద రక్షలు తో అక్కడ కూడా తిరగ వచ్చు. ఇదంతాఒకకోణం..తాజాగాచక్కెర పొంగలి



వ్యవహారం అక్కడ జరుగుతున్న వ్యవహారాలు కు అద్దం పడుతోంది.

ప్రసాద పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయనే విషయం తెలియడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వివరాల్లోకి వెళితే,భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం చక్కెర పొంగలి అక్రమంగా తరలిపోతుందంటూ హడావుడి చోటు చేసుకుంది. దీంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. అంతా పద్ధతి ప్రకారమే జరుగుతుందంటూ తూకం వేసి



ఖాళీగా ఉన్న ఈవో ఆఫీస్ సిబ్బంది చాంబర్

నిర్ధారించారు. వార్షికంగా అన్ని విభాగాల నుంచి సుమారు రూ.80 కోట్ల మేర ఆదాయం రాములవారికి వస్తుండగా ఇందులో ప్రసాదాల ద్వారానే సుమారు రూ.8 కోట్ల లావాదేవీలు సాగుతుండటంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

**రెండోసారి తయారీ**

భద్రాచలం పట్టణానికి చెందిన భక్తులు 5 కిలోల చక్కెర పొంగలి తయారు చేయించి తీసుకెళ్తున్న క్రమంలో భద్రతా సిబ్బంది ఆపి తనిఖీ చేశారు. తూకం వేయడంతో 32 కిలోల

మిగతా 3లో



# మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు

### -మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**టీ మీడియా, నవంబర్ 19,రఘునాథ పాలెం:**ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గరీబీ హఠావో నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు పుట్టింటి నుంచి అందించే సారే లాగా భావిస్తూ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లోని వారికి ప్రత్యేకంగా గుర్తింపు లభించే విధంగా మహిళలకు ఇష్టమైన డిజైన్ తో కూడిన చీరను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని లక్ష్యంతో నీలం రంగు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి అనేక రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సిరిసిల్లలోని చేనేత కార్మికులు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి విడత గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

కులగణన సర్వే ప్రకారం వచ్చిన సమాచారంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాల ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు

మిగతా 2లో

# సింగరేణిలో మూగజీవాలు బలి



### శాపంగా మారిన పశువైద్యురాలు
### రైతుల ఆర్తనాదాలు -
### మూగ జీవుల ఘోష....
### రైతు కంటనీరు- బాధ్యులు ఎవరు...

**టీ మీడియా, నవంబర్ 19, సింగరేణి(కారేపల్లి):**కారేపల్లి పశువైద్యశాలలో వైద్య సేవలపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. రైతుల కళ్ళ ముందే మూగ జీవాలు బలవుతుంటే రైతు కంట్లో నీళ్లు చూడలేని పరిస్థితి సింగరేణి మండల పశు వైద్యశాలలో చోటుచేసుకుంది. పశువైద్యశాల డాక్టర్ల వ్యవహారశైలి నిర్లక్ష్యంగా ఉందని స్థానికులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. మండలంలో మూగజీవాలు బలవుతున్నాయి.నిన్న జరిగిన ఘటన నేపథ్యంలో ఈరోజు మరొక సంఘటన పరిస్థితులను మరింత ఉద్రిక్తం చేసింది. మూగజీవాలకు శాపంగా ఈ పశు వైద్యురాలు మారిందని పలువురు రైతులు మండిపడుతున్నారు.



**రైతుల వివరాల ప్రకారం**

బుధవారం ఉదయం ఓ రైతు అస్వస్థతకు గురైన దూడను చికిత్స కోసం పశువైద్యశాలకు తీసుకెళ్లగా, అక్కడి డాక్టర్ అతనితో దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తున్నారు. మీరు నాపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు%ో% ఇప్పుడు ఎందుకు వస్తున్నారు... మీ దూడకు జిల్లా స్థాయి అధికారులు చికిత్స చేస్తారని వెళ్లండి.. అంటూ డాక్టర్ మండిపడ్డారని రైతులు వాపోతున్నారు. ఈ సంఘటనపై జరిగిన విషయాన్ని జిల్లా పశువైద్య శాఖ ఏడీకి ఫోన్‌లో రైతు సమాచారం ఇవ్వగా, ఆయన ఆదేశాల మేరకు కామేపల్లి మండల వైద్యుడిని పిలిపించి చికిత్స చేయించారని రైతులు తెలియజేశారు.

మిగతా 3లో



రామయ్య హుండీ ఆదాయం కోటి 61 లక్షలు 2లో

# జైల్లో అగరబత్తి తయారీ యూనిట్ ప్రారంభం




**ప్రారంభించిన డీజీ ప్రిజన్స్,సీఎస్ సౌమ్య మిశ్రా**

**టీ మీడియా, నవంబర్ 19,భద్రాచలం:** భద్రాచలంలో ఉన్న ప్రత్యేక ఉపజైలులో నూతన అగరు బత్తి తయారీ యూనిట్ ను తెలంగాణ జైళ్ల శాఖ శ్రీకారం చుట్టి బుధవారం లాంచనంగా ఆరంభించింది. యూనిట్ ను ముఖ్య అతిథిగా హాజరైన డీజీ ప్రిజన్స్, సీఎస్ డాక్టర్ సౌమ్య మిశ్రా యూనిట్ ప్రారంభించారు. భద్రాచలం పట్టణానికి చేరుకున్న ఆమె ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించారు. అనంతరం ప్రత్యేక జైలు వద్దకు చేరుకున్నారు. జైలు వద్దకు చేరుకున్న సౌమ్య భద్రాచలం జైలు సూపరిండెంట్ జిడుగు ఉపేందర్, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ... పవిత్ర భద్రాచల దేవస్థానాల్లో ప్రతిరోజూ సమర్పించే పుష్పాలను సేకరించి, వాటిని బొగ్గు లేకుండా పర్యావరణహిత అగరుబత్తులుగా మార్చడం ఈ యూనిట్ ప్రత్యేకత అని, దేవాలయ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణతోపాటు ఖైదీలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించేందుకు ఈ నమూనా దోహదం చేస్తుందని జైళ్లు కేవలం నిర్బంధ కేంద్రాలుగా కాకుండా, పరివర్తన, నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆశల కేంద్రాలు కావాలని ఉద్ఘాటించారు.దేవాలయాల్లో విస్తారంగా ఏర్పడే పుష్ప వ్యర్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చే వేస్ట్ టు వెల్త్ కార్యక్రమం, ఖైదీలకు నైపుణ్యాలు నేర్పుతూ స్వీయ అభివృద్ధికి దారితీయగల మార్గం అని పేర్కొన్నారు. ఖైదీల సమాజంలో తిరిగి బాధ్యతాయుత సభ్యులుగా మారేందుకు అవసరమైన శిక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే జైళ్ల శాఖ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.. భద్రాచలంలో ఈ పర్యావరణహిత యూనిట్ ను ఏర్పాటు చేసిన సిబ్బందిని అభినందిస్తూ, ఇలాంటి స్థిరమైన పరిశ్రమలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు.

జిల్లా జైలు, కరీంనగర్లో ప్రారంభించిన పైలట్ యూనిట్ ఇప్పటికే విశేష ఫలితాలు సాధించిందని తెలియజేశారు. ఆ యూనిట్ ద్వారా ఖైదీలలో క్రమశిక్షణ, పనిపై బాధ్యత, ప్రవర్తనలో సానుకూల మార్పులు స్పష్టంగా కనిపించాయని తెలిపారు. భద్రాచలం యూనిట్ కూడా ఇదే నమూనాను అనుసరిస్తూ, ఖైదీలకు శ్రద్ధతో కూడిన శిక్షణ, నిరంతర పని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని, రిఫార్మేషన్, రిహాబిలిటేషన్, రీసోషలైజేషన్ అనే మూడు ముఖ్యస్తంభాలను మరింత బలోపేతం చేయడమే ఈ యూనిట్ ఉద్దేశమని వెల్లడించారు.

# వయోవృద్ధుల సంక్షేమంకి ప్రాధాన్యం




**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా, నవంబర్ 19,భద్రాద్రి కొత్తగూడెం**:అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో కుటుంబాలు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు పెరిగిపోతున్నాయని, ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలు వృద్ధులను బాధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు. పోషణ భృతి పొందాల్సిన వృద్ధులకు చట్ట ప్రకారం భృతి అందుకునేలా జిల్లా సంక్షేమ శాఖ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లతో సమన్వయం చేసి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నామని, వృద్ధులందరికీ ఆరోగ్య , జీవన భీమా పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక క్యాంపులును నిర్వహిస్తామని తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌కు సంబంధించిన పెండింగ్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూలి వృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న 2016 రూపాయల చేయూత పెన్షన్‌ను క్రమంగా అందజేస్తున్నామని, కొత్త దరఖాస్తుల కోసం ఆన్‌లైన్ వెబ్సైట్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రచారం చేసి అర్హులందరికీ దరఖాస్తు చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. 60 ఏళ్లు నిండిన మహిళలు పదిమంది గ్రూపులుగా ఉన్నట్లయితే వారికి బ్యాంకుల ద్వారా రివాల్యూషన్ ఫండ్స్ అందించే సదుపాయం కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలు, అభ్యర్థనలు జిల్లా కలెక్టర్ గారికి వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు సురేష్, సందీప్, కృష్ణయ్య, శివప్రసాద్, యూసఫ్, శివరామ్, భూషణ్ రావు, వెంకటేశ్వర్లు, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, పద్మశ్రీ, వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, వయోవృద్ధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**టి మీడియా, నవంబర్ 19 ,నెల్లికుదురు:**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు పిఏసిఎస్ పరిధిలోని బ్రాహ్మణ కొత్త పల్లి,నైనాల,బొడ్లాడ గ్రామాలలో పిఏసిఎస్ పర్సన్ ఇంచార్జ్ మనోహర్ రావు, సీఈవో బందారపు యాదగిరి గౌడ్ లతో కలిసి బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ రావు మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని దళారీలకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులు తమ కల్లాల వద్దనే పరి శుభ్రంగా తూర్పార బట్టి, ఆరపోసి తీసుకువచ్చినట్లయితే మాయిశ్చర్17% చెక్ చేసి వెంటనే కాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం, పిఏసిఎస్ లు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఇఓ బందారపు యాదగిరి గౌడ్,పి ఎస్ సి ఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి



**టీ మీడియా నవంబర్ 19 కామేపల్లి** :ఇంధిరా గాంధీ జయంతి ని మండల పరిధిలోని వాడవాడలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు జరుపుకున్నారు. సాతానిగూడెం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాధాత్ బాబు నాయక్ గ్రామ అధ్యక్షుడు కీసర నరసింహారెడ్డి గమ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రభుదాస్ యలమద్దీ.నరసింహారావు , ప్రసాద్ , ఎల్లంకి నవీన్ మహిళా నాయకురాలు విజయలక్ష్మి , వీరు నాయక్ కన్నబోయిన శ్రీనివాసరావు యాదవ్ సూర్య నాగేశ్వరరావు సత్తి వీరబాబు యాదవ్ , మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా నవంబర్ 19 కామేపల్లి:**జర్నలిస్ట్ సాంబశివరావు కుటుంబాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పరామర్శించారు. సాంబశివరావు మృతి తీరని లోటని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి,కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి,జగన్నాథరెడ్డి, దమ్మలపాటిసత్యనారాయణ, అజ్మీరా.రాంధాస్,దొడ్డిగర్లసుందరం, అజ్మీరా. భాస్కర్, కొర్రా.రాములు,భూక్యా.సీతారాములు, భూక్యా.సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## పులికాదు నక్క



**టీ మీడియా, నవంబర్ 19 ,ముదిగొండ :**ముదిగొండ మండలం గంధసిరి సమీపంలో ని గుట్టల్లో కొంతమంది గ్రామస్థులకు పులి కనిపిచింది అనే వందతులను నమ్మొద్దు. పులి కనిపించిందని ఇద్దరు వ్యక్తులు తెలిపిన ప్రదేశాన్ని పరిశీలించి, ఈ ప్రదేశంలో సంచరించింది నక్క మాత్రమే పులి కాదని తెలిపిన ఫారెస్ట్ అధికారులు. ఈ ప్రదేశంలో పులి సంచారాలు లేవని గ్రామస్తులు, ప్రజలు ఎవరు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు. కార్యక్రమంలో పాల్గొన్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డనియల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## వాలిబాల్ ఆట లో సత్తా చాటిన ఆశ్రమ విద్యార్థి

**టీ మీడియా ,నవంబర్19 ,చింతూరు:**చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురోన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి గుండి సాయి తేజ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జరిగిన అండర్ 14 వాలీబాల్ క్రీడ పోటీలలో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికై నెల్లూరులో జరిగే క్రీడా పోటీలలో పాల్గొనడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమయ్య తెలిపారు. ఇతంటి విజయం సాధించడానికి క్రీడా పోటీలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చిన పిడి ఇంద్ర రెడ్డి కు ప్రధానోపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వార్డెన్ ముత్తయ్య, నాగేశ్వరరావు , కన్నారావు , తదితర ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థికి అభినందనలు తెలిపారు.



## పొదిల వివాహ వేడుకకు డిప్యూటీ సిఎమ్ కి ఆహ్వానం

**టీ మీడియా నవంబర్ 19 ముదిగొండ** :జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్- శశికళ దంపతులు కుమార్తె వివాహ వేడుకకు రావలసిందిగా తెలంగాణ డిప్యూటీ సిఎమ్ దంపతులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క- నందిని గార్లను స్వయంగా హైదరాబాద్ ప్రజా భవన్ కు వెళ్లి కలిసి వివాహ వేడుకకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించిన పొదిల రవికుమార్ .. తన కూతురు వివాహ వేడుకకు తప్పనిసరిగా వచ్చి నూతన వధూవరులకు ఆశీస్సులు అందచేయవలసిందిగా మల్లు భట్టి విక్రమార్క దంపతులకు శుభలేఖ అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్ మరియు ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ పాల్గొన్నారు.

## రామయ్య హుండీ ఆదాయం కోటి 61 లక్షలు

**టీ మీడియా, నవంబర్ 19,భద్రాచలం:** భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి హుండీ లెక్కింపు బుధవారం నాడు చిత్రకుట మండపంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో అత్యంత భద్రత మధ్య లెక్కించారు. వివిధ హుండీల ద్వారా స్వామివారికి కోటి 61 లక్ష ల రెండువేల 694 రూపాయలు వచ్చింది. అంతేకాకుండా 141 గ్రాముల బంగారం 800 గ్రాముల వెండి కూడా ఉండి ద్వారా లభించింది.వీటితోపాటు 347 అమెరికా డాలర్లు, 31 సింగపూర్ డాలర్లు, 30 కొరియా డాలర్లు 11 సౌత్ కొరియా వాన్స్, 2 మలేషియా రింగ్ గన్స్ తో పాటు మరో 125 డాలర్స్ వివిధ దేశాలకు చెందిన నగదు లభించింది. లెక్కించిన నగదును భద్రాచలం దేవస్థానం ఈవో దామోదర్ రావు దేవస్థానం అధికారుల సమక్షంలో బ్యాంకు అధికారులకు అందజేసి స్వామివారి అకౌంట్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు శ్రావణ్ కుమార్ రామకృష్ణ పలువురు పాల్గొన్నారు.

## మహిళలకు

ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం చీరలను పంపిణీ చేశారు. 54 కోట్ల 13 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం



**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్**

**టి మీడియా, నవంబర్ 19, నెల్లికుదురు:** ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు పేదలకు గొప్ప వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని శ్రీరామగిరిలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు గుర్రాల అరుణ నరేష్ ఇల్లు పైకప్పు స్లాబ్ నిర్మాణ పనిని పలువురి నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి 35 ఇండ్లు మంజూరయ్యాయని, గతంలో సైతం గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే మంజూరు చేసిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇంటి నిర్మాణాలకు బిల్లులు త్వర త్వరగా పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల సమ్మయ్య గౌడ్, ప్రజా వైద్యులు ఆదూ రి కళదర్ రాజు, గుర్రాల నరేష్,గొల్లపెల్లి యాదగిరి,డొనికెన సోమన్న,పోతారాజు యాదగిరి, మద్దెల సరయ్య, మోహనచారి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాహేళమ్మ దశదిన కార్యక్రమం

**.పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్**

**టీ మీడియా, నవంబర్ 19,ఖమ్మం రూరల్:**బుధవారం నెలకొండపల్లి మండలం కొనయిగూడెం అనంతనగర్ కి చెందిన వడ్లమూడి రాహేళమ్మ(వీరమ్మ) దశదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నీవాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారీ, కళ్లెం శేషి రెడ్డి, సుంకర భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.




## కులోన్మాదులను కఠినంగా శిక్షించాలి

**-కేవీపీఎస్ డిమాండ్**

**టీ మీడియా, నవంబర్ 19,ఖమ్మం రూరల్ :**ఖమ్మం రూరల్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలంలోని యల్లంపల్లి గ్రామంలో రాజశేఖర్ అనే దళితున్ని కుల పేరుతో హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ క్రాస్ రోడ్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ...స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అవుతున్న కులం పేరుతో దళితులను అత్యంత దారుణంగా పెట్రోలు పోసి సజీవ దహనం చేయటం హేయమైన చర్య అన్నారు. రాజశేఖర్ ను హత్య చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కేవీపీఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 162 కుల దూరహంకార హత్యలు జరిగాయని అన్నారు ఈ ధర్నాలో సంఘం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు అరేంపుల ఉప్పలయ్య,పగిడిపల్లి వెంకట్రావు,నాయకులు తుమాటి వంశీ,వెలుతురు రామనాథం ,కొలికపొంగు వెంకటనారాయణ, బాలరాజు,నందిపాటి లక్ష్మయ్య,గుర్రం మాధవరావు, వడ్లమూడి తదితరులు పాల్గొన్నారు.




## నషా ముక్త భారత్ , కుశాల్ భారత్ కార్యక్రమం

**టీ మీడియా, నవంబర్ 19,ఖమ్మం రూరల్:**దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో నషా ముక్త భారత్ %-% కుశాల్ భారత్ లో భాగంగా డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న నషా ముక్త భారత్ అభియాన్ పూర్తిగా ఐదు సంవత్సరాలను పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా, కళాశాల విద్యార్థులందరితో డ్రగ్స్‌కు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ ప్రతిజ్ఞలో విద్యార్థులు మేము ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ వాడకానికి లోను కాకుండా, మా చుట్టుపక్కల ఉన్న వారిని కూడా ఈ దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉంచడానికి కట్టుబడి ఉంటాము" అని సంకల్పం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, ఎన్ ఎం డి యూ కోఆర్డినేటర్ కె. మానస, సిడిపిఓ కమల ప్రియ, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ బి. అరుణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ చైతన్య, కళాశాల ఏవో ఆచార్య చిరంజీవి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శక సూచనలు అందించారు.అతిథులు మాట్లాడుతూ, యూత్ భవిష్యత్ భారతదేశానికి వెన్నెముక అని, డ్రగ్ ఫ్రీ క్యాంపస్ మాత్రమే కాకుండా డ్రగ్ ఫ్రీ సొసైటీ నిర్మాణంలో ప్రతి విద్యార్థి చైతన్యవంతుడిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై విద్యాకరమైన సమాచారం అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థి మృతి

**- కేసునమోదు చేసిన పోలీసులు**



**టీ.మీడియా,నవంబర్19,చింతూరు:** చింతూరు ఎస్సై రమేష్ కథనం ప్రకారం పెద్ద సీతనపల్లి గ్రామం చింతూరు మండలం కు చెందిన శ్యామల రమాదేవి, మారయ్య దంపతుల కుమార్తె శ్యామల జనని,వయసు ఐదు సంవత్సరాలు, కుయుగురు గ్రామంలో ఉంటున్న తన అమ్మమ్మ గారి ఇంట్లో నివసిస్తూ, ఈరోజు ఉదయం ఏడు గంటల సమయంలో ఇంటి వద్ద భోజనం చేసి, అంగన్వాడి స్కూలు వెళ్తూ దారిలో రేగి పళ్ళు తిని, తోటి పిల్లలతో ఆడుకుంటూ, అక్కడ పిట్స్ వచ్చినట్లు పడిపోయిందని తెలిపారు. ఈ విషయాన్ని అంగన్వాడి టీచర్ రవ్వ కళావతి, పాప అమ్మమ్మ దుర్గమ్మకు చెప్పగా,వెంటనే తమ బంధువులు అందరూ కలిసి ఆటోలో చింతూరు గవర్నమెంట్ హాస్పిటల్ కుతీసుకొనివెళ్ళారన్నారు.డాక్టర్ చూసి పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించి చెప్పినారని, ఇచ్చిన రిపోర్టుపై చింతూరు ఎస్ఐ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



## రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత,

**ఇద్దరు ముద్దాయిల అరెస్టు,**

**టీ.మీడియా,నవంబర్19,చింతూరు**: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతూరు సబ్ డివిజన్ ఎస్డిపిఓ బి. హేమంత్ ఆధ్వర్యంలో చింతూరు సిఐ సిహెచ్ గోపాలకృష్ణ, ఎస్ఐ పి రమేష్ లు చేపట్టిన వాహన తనిఖీల్లో భాగంగా ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ కు బొలెరో వాహనంలో తవుడు బస్తాల కింద పెట్టి అక్రమంగా తరలిస్తున్న 120 కేజీల గంజాయి ని బుధవారం సాయంత్రం ఎర్రంపేట లోని ఒరిస్సా(మోటు) రోడ్ జంక్షన్ లో పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. గంజాయితోపాటు,ఓ డి 30 యఫ్ 5890అనే నెంబర్ గల బొలెరో వాహనాన్ని, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో నిందితులు బిశ్వజిత్ మండల్, సుధీప్ హల్దార్, మల్కనగిరి జిల్లాలోని 71 క్యాంపుకు చెందినవారని వీరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఆరు లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు.

## సింగరేణిలో మూగజీవాలు బలి

**రైతుల ఆర్తనాదాలు - మూగజీవాల ఘోష**

అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయింది.చికిత్స చేయించిన కొద్ది సమయం లోనే దూడ పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయింది. దీంతో బాధిత రైతు,గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దూడ మరణానికి కారణం డాక్టర్ నిర్లక్ష్యమే అని రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. మూగజీవాల ప్రాణాలపై ఇంత నిర్లక్ష్యం పై అధికారులు ఎలా ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. మా రైతుల ఆర్తనాదాలు - మూగజీవాల ఘోష కి బాధ్యులు ఎవరు అని రైతులు బాధపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయం గ్రామంలో ప్రజలలో వినిపిస్తోంది.



## కేజీబీవీలో బాల్య వివాహాలపై అవగాహన

**టీ మీడియా, నవంబర్ 19, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైల్డ్ రైట్ కన్వెషన్ వీక్ ను పురష్కరించుకోని విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు నాటికలు, పాటలతో అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో అనేక అనర్ధాలు చోటుచేసుకుంటాయన్నారు. బాలికలు మానసికంగా, శరీరకంగా ఎదుగుల లేకుండా వివాహాలు చేయటం చట్టవిరుద్దమని విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, సీహెచ్. ఝాన్సీ , స్వాతి, ఎండీ.షాహినాసుల్తానా, బీ.రమ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబాన్ని తీర్చిదిద్దిన ఆదర్శవంతురాలు సేవురి

**సేవురికి నివాళ్లు ఆర్పించిన నేతలు**

**టీ మీడియా, నవంబర్ 19, సింగరేణి (కారేపల్లి) :** మారుమూల గిరిజన గ్రామంలో ఉన్న తన పిల్లలను ఉన్నత స్ధాయిలో తీర్చిదిద్దిన భూక్యా శేవురి ఆదర్శవంతురాలని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లి మండలం రూప్లాతండాలో బుధవారం భూక్యా సేవురి సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన సేవురి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.సేవురి కూమారులు భద్యా, బాలు, లాల్‌సింగ్, వాల్యా, కుమార్తెలు శాంతి, ఝాన్సీ లను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బానోత్ దేవ్లానాయక్, వాంకుడోత్ జగన్, మాజీ సర్పంచ్‌లు భూక్య రంగారావు. ధరావత్ కిషన్. భూక్య సైదా, గ్రామ పెద్దలు తుళ్లూరు వెంకటేశ్వర్లు(బాబు), కరపటి సీతారాములు, మేకల వీరన్న, వడ్డూరి వీరబాబు, అయినాల రామలింగయ్య, సూర సుబ్బారావు. కల్తీ రామచంద్రయ్య, నునావత్ గన్యా,చాగంటి వెంకటేశ్వర్లు, చంద్రు, భూక్య పూల్‌సింగ్, తావూరియా, దస్రు, పాల్గొన్నారు.

## రామయ్య ఇటు

బరువు వచ్చింది. సదరు భక్తులు తాము నిబంధనల ప్రకారం కిలోకి రూ.400 చొప్పున రూ.2 వేలు చెల్లించామని చెప్పడంతో ఆ భక్తులకు ఇబ్బంది ఉండకూడదని భావించిన అధికారులు వారిని ప్రసాదంతో పాటు పంపించారు. ఐదు కిలోల దిట్టానికి అంత చక్కెర పొంగలి రావడం ఏమిటని అయోమయం నెలకొనడంతో ఈఓ దామోదర్‌రావు చొరవ తీసుకుని మరోసారి భద్రతా సిబ్బంది సమక్షంలో ఐదు కిలోల చక్కెర పొంగలి తయారు చేసి తూకం వేయగా అది 36 కిలోలు ఉన్నట్లు గుర్తించారు.

**ప్రసాదం కట్టుదిట్టమే :** కిలో బియ్యం, కిలోన్నర పంచదార, పావు కిలో పెసరపప్పు, 350 గ్రాముల నెయ్యి, 2 గ్రాముల యాలకులు, 50 గ్రాముల జీడిపప్పు మొత్తంగా 3 కిలోల 202 గ్రాముల సరకులను కలిపి ఒక కిలో చక్కెర పొంగలి దిట్టం అంటారు. 5 కిలోలకు వాడే సరకులు 16 కిలోల 10 గ్రాములు. దీనికి తగిన నీటిని ఉపయోగిస్తారు. 5 కిలోల చక్కెర పొంగలి తయారీకి సుమారు రూ.1,100 ఖర్చు అవుతుంది.

కౌంటర్లలో విక్రయించేందుకు కిలో దిట్టానికి 100 గ్రాములు రూ.15ల చొప్పున 50 ప్యాకెట్లు తయారు చేస్తారు. ఈ కోణంలో పరిశీలిస్తే ఐదు కిలోల దిట్టానికి 25 కిలోల చక్కెర పొంగలి తయారవుతుంది. ఇలా తేడా ఉండటంతో ఈ గందరగోళం చోటు చేసుకుందా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయం తేలాల్సి ఉంది. రెండో సారి తయారు చేసిన చక్కెర పొంగలి విక్రయంలో స్పష్టత లేకపోవడంతో రాత్రివేళ భక్తులకు ఉచితంగా పంచారు.